


# మనకూ వార్నిష్డ్ కరెన్సీ

- దేశంలో రికార్డు స్థాయికి నగదు వినియోగం
- రూ.500 నోట్ల వాడకం మరింత అధికం
- ఆర్‌బీఐ వార్షిక నివేదిక

దేశంలో కరెన్సీ నోట్ల వినియోగం భారీగా పెరిగింది. రోజువారీ లావాదేవీల్లో డిజిటల్ చెల్లింపులు శరవేగంగా పెరుగుతున్నా.. సాధారణ ప్రజలు, చిన్న వ్యాపారులు నగదు లావాదేవీలకే మొగ్గుచూపుతున్నారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వార్షిక నివేదికలో తెలిపింది. దీని వల్ల దేశ కరెన్సీ–జీడీపీ నిష్పత్తి 2024–25 నాటి 11.7% నుంచి 2025–26లో 12.1 శాతానికి పెరిగింది. మార్కెట్‌లో నకిలీ నోట్ల చలామణీ స్వల్పంగా పెరగడంతో, వాటిని అరికట్టేందుకు, నోట్ల మన్నికను పెంచేందుకు ఆర్‌బీఐ నోట్లలో కొత్త సెక్యూరిటీ ఫీచర్లతో పాటు, వార్నిష్డ్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది.

**వార్నిష్డ్ కరెన్సీ నోట్లు అంటే..**

పలుచని, రక్షిత అల్ట్రా వయొలెట్ క్యూర్డ్ వార్నిష్ పూతపూసిన కాగితపు నోట్లు ఇవి. నీటిలో తడిచినా, దుమ్ములో పడినా తొందరగా పాడవకుండా ఉంటాయి. తరచు నోట్లు పాడయి, కొత్తవి ముద్రించేందుకు అవుతున్న ఖర్చు తగ్గించేందుకు ఇవి ఉపయోగ పడతాయి. సాధారణ నోట్లతో పోలిస్తే, ఇవి 2-3 రెట్లు అధిక కాలం మన్నుతాయన్నది అంచనా. ఇందుకోసం కర్ణాటకలోని మైసూరులో ఉన్న భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణా కేంద్రంలో రూ.100 నోటుపై పరిశోధనలు సాగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఐరోపాలోని కొన్ని దేశాలు ఇలాంటి నోట్లు వాడుతున్నాయి.

### రూ.500 నోట్ల హవా

2026 మార్చికి మార్కెట్‌లో ఉన్న కరెన్సీ నోట్ల మొత్తం విలువ 11.9% పెరిగి రూ.41.24 లక్షల కోట్లకు చేరింది. చలామణిలో ఉన్న నోట్ల సంఖ్య 10.5% వృద్ధి చెంది 17.13 లక్షల కోట్లకు పెరిగింది. నాణేల విలువ 11.4% అధికమై రూ.40,814 కోట్లుగా ఉంది. మార్కెట్ నుంచి రూ.2000 నోట్లను ఉపసంహరించడంతో, రూ.500 నోటు మన నగదు వ్యవస్థకు ప్రధాన వెన్నెముకగా మారింది. మొత్తం మార్కెట్‌లో ఉన్న నోట్ల సంఖ్యలో రూ.500 నోట్ల వాటా 41.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో వినియోగంలో ఉన్న రూ.500 నోట్ల సంఖ్య 6,34,458 లక్షల నుంచి 11.2% అధికమై 7,05,482 లక్షలకు చేరింది. వీటి విలువ రూ.31.72 లక్షల కోట్ల నుంచి రూ.35.27 లక్షల కోట్లకు పెరిగింది.

### నకిలీ నోట్లూ అధికం

నగదు చలామణితో పాటు నకిలీ నోట్ల బెడదా పెరిగింది. దేశంలో పట్టుబడిన మొత్తం నకిలీ నోట్ల సంఖ్య 2024-25లో 2,17,396 కాగా, 2025-26లో 5.7% 2,29,746కు పెరిగింది. ఇందులో ప్రధానంగా రూ.500 నకిలీ నోట్లు 20.5% పెరిగి 1,41,907గా ఉన్నాయి. రూ.20 నకిలీ నోట్లు 253 నుంచి 47.4% అధికమై 373కు చేరాయి. రూ.200 నకిలీ నోట్లు 32,660 నుంచి 30,591కు, రూ.100 నకిలీ నోట్లు 51,069 నుంచి 45,621కు తగ్గాయి. మార్కెట్‌లో మొత్తం నకిలీ నోట్లలో 97.6% నోట్లను బ్యాంకులు విజయవంతంగా గుర్తించాయి.

### తగ్గిన ప్రింటింగ్ ఖర్చులు

ఆర్‌బీఐ నోట్ల ముద్రణ వ్యయాలు 2025-26లో రూ.4,875.2 కోట్లకు తగ్గాయి. 2024-25లో ఈమొత్తం రూ.6,372.8 కోట్లుగా ఉంది. ఆర్‌బీఐ కొత్త నోట్ల ముద్రణ ఆర్డర్ పరిమాణాన్ని 3.03 లక్షల నుంచి 2.81 లక్షలకు తగ్గించడమే ఇందుకు కారణం.

### సరికొత్త టెక్నాలజీతో...

కరెన్సీ నోట్లను మరింత సురక్షితంగా, పరిశుభ్రంగా మార్చేందుకు ఆర్‌బీఐ సరికొత్త టెక్నాలజీని తీసుకురాబోతుంది. 2026 మధ్య నుంచి విడతల వారీగా అప్‌గ్రేడ్ చేసిన కొత్త సెక్యూరిటీ ఫీచర్లతో రూపొందించిన నోట్లను ఆర్‌బీఐ విడుదల చేయనుంది. నోట్ల ద్వారా బ్యాక్టీరియా వ్యాపించకుండా ఉండేందుకు, కరెన్సీ పేపర్‌లోనే యాంటీ-మైక్రోబియల్, యాంటీ-బ్యాక్టీరియల్ ట్రీట్‌మెంట్‌ను జోడిస్తున్నారు.




## నాట్కో ఫార్మా లాభం రూ.269 కోట్లు

**ఈనాడు, హైదరాబాద్:** ఔషధ సంస్థ నాట్కో ఫార్మా, మార్చి త్రైమాసికంలో రూ.816.9 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.269 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2024-25 ఇదే కాల ఆదాయం రూ.1,287 కోట్లు, నికర లాభం రూ.406 కోట్లతో పోలిస్తే, ఈసారి ఆదాయం 36.5%, నికర లాభం 33.7% క్షీణించాయి. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఏకీకృత ఆదాయం రూ.4,375.9 కోట్లుగా, నికర లాభం రూ.1,418.5 కోట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరానికి ఫార్మా ఎగుమతుల ద్వారా రూ.3,234.5 కోట్లు, దేశీయ ఫార్ములేషన్ల ద్వారా రూ.440.9 కోట్ల ఆదాయం వచ్చినట్లు సంస్థ తెలిపింది. దక్షిణాఫ్రికాకు చెందిన అడ్‌కాక్ ఇంగ్రామ్ హోల్డింగ్స్ లిమిటెడ్‌లో 35.75% వాటాను సంస్థ వ్యూహాత్మకంగా కొనుగోలు చేసింది. అమెరికా మార్కెట్లోకి పొమాలిడోమైడ్, ఎవెరోలిమస్, బోసెంటాన్ ఔషధాలను విడుదల చేసింది. దేశీయ మార్కెట్లో సెమాగ్లుటైడ్ వయల్స్, స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ చికిత్సకు వాడే రిస్డిప్లామ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ వివరించింది. భవిష్యత్తు వృద్ధి కోసం సెల్-జీన్ థెరపీ విభాగంలో పెట్టుబడులు పెట్టినట్లు తెలిపింది.

## మిధాని లాభంలో 38% వృద్ధి

**ఈనాడు, హైదరాబాద్:** రక్షణ, అంతరిక్ష, విద్యుత్ రంగాలకు అవసరమైన టైటానియం మిశ్రమాలు, స్పెషల్ స్టీల్స్, సూపర్ అల్లాయ్స్ తయారీలో నిమగ్నమైన కేంద్ర ప్రభుత్వ సంస్థ మిశ్ర ధాతు నిగమ్ (మిధాని).. గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి ఆకర్షణీయ ఫలితాలు ప్రకటించింది. ఏకీకృత ఆదాయం రూ.552.75 కోట్లుగా నమోదైంది. 2024-25 ఇదే కాల ఆదాయం రూ.410.56 కోట్లతో పోలిస్తే ఇది 34.63% అధికం. ఇదే సమయంలో నికర లాభం రూ.56.14 కోట్ల నుంచి 38.49% వృద్ధితో రూ.77.75 కోట్లకు పెరిగింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరంలో సంస్థ చరిత్రలోనే అత్యధికంగా రూ.1,208.63 కోట్ల ఆదాయం ఆర్జించింది. నికర లాభం రూ.130.79 కోట్లుగా నమోదైంది. రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.1.25 చొప్పున డివిడెండ్‌ను బోర్డు ప్రతిపాదించింది. 2026 ఏప్రిల్ 1 నాటికి సంస్థ చేతిలో ఉన్న మొత్తం ఆర్డర్ల విలువ రూ.2,290 కోట్లు. గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 700 టన్నుల టైటానియం అల్లాయ్ ఉత్పత్తిని సాధించింది. అయోధ్య శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి 31 టైటానియం కిటికీలను సరఫరా చేసింది. భవన నిర్మాణ ప్రయోజనాల కోసం టైటానియం అందించిన తొలి సంస్థగా నిలిచింది. దిల్లీలో రాష్ట్రపతి సభా వేదిక కోసం 90 టన్నుల ఆర్మర్ గ్రేడ్ స్టీల్‌ను అత్యంత తక్కువ వ్యవధిలో సరఫరా చేసినట్లు సంస్థ వెల్లడించింది. ఏరో ఇంజిన్ల కోసం దేశంలోనే తొలిసారిగా 'క్యాస్ట్ సూపర్ అల్లాయ్ సింగిల్ క్రిస్టల్ బ్లేడ్' మెటీరియల్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపింది.

## 36% పెరిగిన ఎన్ఎండీసీ లాభం

**ఈనాడు, హైదరాబాద్:** ఎన్ఎండీసీ మార్చి త్రైమాసికంలో రూ.11,775.49 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.2,017.57 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాలంలో ఆదాయం రూ.7,497.17 కోట్లు, నికర లాభం రూ.1,483.18 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోలిస్తే, సమీక్షా త్రైమాసికంలో ఆదాయం 57%, నికర లాభం 36% పెరిగాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆదాయం రూ.33,559.27 కోట్లు, నికర లాభం రూ.7,414.69 కోట్లకు చేరాయి. రూ.1 ముఖ విలువ ఉన్న ఒక్కో షేరుపై రూ.1 తుది డివిడెండ్‌ను సంస్థ ప్రకటించింది.

### కోడి గుడ్లు

30న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

| | |
|---|---|
| హైదరాబాద్ | 555 |
| వరంగల్ | 557 |
| విజయవాడ | 580 |
| తూ/ప గోదావరి | 535 |
| విశాఖపట్నం | 535 |
| చిత్తూరు | 628 |

## ఇండిగో నష్టం రూ.2,537 కోట్లు



దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, జనవరి- మార్చి త్రైమాసికానికి రూ.2,537 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ క్షీణించడం, కార్మిక చట్టంలో మార్పులు, కార్యకలాపాల నిర్వహణలో సవాళ్లు ఇందుకు కారణమయ్యాయి. 2024-25 ఇదే కాలంలో సంస్థ రూ.3,067.50 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. ఏడాది వ్యవధిలో మొత్తం ఆదాయం రూ.23,097.50 కోట్ల నుంచి 3% పెరిగి రూ.23,830.70 కోట్లకు చేరింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికీ ఇండిగో రూ.2,393.60 కోట్ల నష్టాన్ని చవిచూసింది. 2024-25లో రూ.7,502.50 కోట్ల నికర లాభాన్ని సంస్థ నమోదు చేసింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 6.4% పెరిగి రూ.89,513.40 కోట్లకు చేరింది.

**నష్టం ఎందుకంటే..:** 2025-26లో విదేశీ మారకపు ద్రవ్యం రూపంలో రూ.8,100 కోట్ల నష్టం వచ్చిందని కంపెనీ తెలిపింది. 2025 డిసెంబరులో విమాన సర్వీసుల్లో ఏర్పడిన భారీ అంతరాయాల వల్ల, రూ.580 కోట్ల ప్రతికూల ప్రభావం పడిందని వెల్లడించింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు సంబంధించిన వ్యయాలు రూ.1,200 కోట్లుగా నమోదయ్యాయి. '2025-26లో చాలా సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొన్నాం. ఈ పరిణామాలే లాభదాయకతపై ప్రభావం చూపాయి. అయితే మా సీట్ల సామర్థ్యం 9.5% పెరిగింద'ని ఇండిగో ఎండీ రాహుల్ భాటియా తెలిపారు.

## టయోటా అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా



టయోటా సంస్థ తమ తొలి విద్యుత్తు వాహనం (ఈవీ) అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా ధరలను ప్రకటించింది. 3 వేరియంట్లలో ఈ కారు లభించనుంది. టాప్ వేరియంట్ ధర రూ.23.60 లక్షలని తెలిపింది. 61 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వచ్చే ఈ కారు ఒక ఛార్జింగుతో 543 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చని వెల్లడించింది.

## తాజ్ జీవీకే ఆదాయం రూ.161 కోట్లు

**ఈనాడు, హైదరాబాద్:** ఆతిథ్య రంగంలోని తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్, మార్చి త్రైమాసికంలో రూ.161.30 కోట్ల ఆదాయం, రూ.319.75 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గ్రీన్‌వుడ్స్ ప్యాలెసెస్ అండ్ రిసార్ట్స్‌లో సంస్థ అదనంగా 2.01% వాటా కొనుగోలు చేసి, తన మొత్తం వాటాను 51 శాతానికి పెంచుకోవడంతో, సంస్థకు అనుబంధంగా మారింది. ఈ కొనుగోలు ద్వారా రూ.282.64 కోట్ల అసాధారణ లాభం తాజ్ జీవీకే కు కలిసొచ్చింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆదాయం రూ.517.02 కోట్లు, నికర లాభం రూ.410.27 కోట్లుగా ఉన్నాయి. హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్, చెన్నైలోని తాజ్ క్లబ్ హౌస్, తాజ్ చండీగఢ్‌లలో రూ.8.01 కోట్లతో పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు సంస్థ వెల్లడించింది.

## క్యాప్‌స్టన్ సర్వీసెస్ ఆదాయం రూ.216 కోట్లు

మ్యాన్‌పవర్ సొల్యూషన్ల సంస్థ క్యాప్‌స్టన్ సర్వీసెస్, మార్చి త్రైమాసికంలో రూ.216.47 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2024-25 ఇదే కాల ఆదాయం రూ.185.47 కోట్ల కంటే ఇది 16.71% అధికం. ఇదే సమయంలో నికరలాభం రూ. 6.05 కోట్ల నుంచి 24.3% పెరిగి రూ.7.52 కోట్లకు చేరింది. 20256- పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంస్థ ఆదాయం రూ.831.89 కోట్లుగా ఉంది. 2024-25 ఆదాయం రూ.60.23 కోట్ల కంటే ఇది 20.52% ఎక్కువ. ఇదే సమయంలో నికరలాభం రూ.17.84 కోట్ల నుంచి 57.68% పెరిగి రూ.28.13 కోట్లుగా నమోదైంది. హోమ్ సర్వీసెస్ సేవలను ప్రారంభించినట్లు సంస్థ ఎండీ శ్రీకాంత్ కొడాలి తెలిపారు.

### జనవరి - మార్చి త్రైమాసిక ఫలితాలు (రూ.కోట్లలో)

| కంపెనీ | నికర లాభం/(నష్టం) 2025-26 | నికర లాభం/(నష్టం) 2024-25 | మొత్తం ఆదాయం 2025-26 | మొత్తం ఆదాయం 2024-25 |
|---|---|---|---|---|
| ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇన్‌ఫ్రా | 22 | 55 | 594 | 593 |
| హ్యాపియెస్ట్ మైండ్స్ | 61 | 34 | 604 | 545 |
| ఐనాక్స్ గ్రీన్ ఎనర్జీ | 28 | 6 | 119 | 85 |
| ఐనాక్స్ విండ్ | 106 | 190 | 1306 | 1311 |
| హెచ్‌టీ మీడియా | (10) | 51 | 511 | 494 |

## 69% పెరిగిన ఏషియన్ పెయింట్స్ లాభం

**దిల్లీ:** ఏషియన్ పెయింట్స్, మార్చి త్రైమాసికంలో రూ.1185.49 కోట్ల ఏకకృత నికర లాభాన్ని ఆర్జించింది. 2024-25 ఇదేకాల లాభం రూ.700.83 కోట్ల కంటే ఇది 69.15% అధికం. ఇదే సమయంలో విక్రయ ఆదాయం రూ.8329.59 కోట్ల నుంచి రూ.9228.46 కోట్లకు పెరిగింది. రంగుల పరిమాణం, విలువ పరంగా కూడా సమీక్షా త్రైమాసికంలో రెండంకెల వృద్ధి సాధించడం, పారిశ్రామిక - వాహన రంగాల నుంచి గిరాకీ లభించడం ఇందుకు కారణమని సంస్థ పేర్కొంది. దేశీయ అలంకరణ విభాగంలోనూ గిరాకీ అధికంగా ఉన్నట్లు తెలిపింది. శ్రీలంక, ఈజిప్ట్, యూఏఈల్లో వృద్ధి వల్ల, అంతర్జాతీయ విక్రయాలు 11% పెరిగి రూ.888.1 కోట్లుగా నమోదయ్యాయి. వ్యయాలు కూడా 7.6% పెరిగి రూ.7829.17 కోట్లకు చేరాయి.

- 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరంలో సంస్థ లాభం రూ.4394.69 కోట్లుగా, ఆదాయం రూ.36,307.34 కోట్లుగా నమోదయ్యాయి. తుది డివిడెండుగా రూ.23 ఇవ్వాలని కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. పశ్చిమాసియా సంక్షోభ పరిణామాలు, సమీప కాల అనిశ్చితులకు కారణమవుతున్నట్లు సంస్థ ఎండీ అమిత్ పేర్కొన్నారు.

## ఒలెక్ట్రా ఆదాయం రూ.645 కోట్లు

**ఈనాడు, హైదరాబాద్:** ఒలెక్ట్రా గ్రీన్ టెక్, మార్చి త్రైమాసికంలో రూ.644.72 కోట్ల ఆదాయంపై రూ.57.39 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2024-25 ఇదే కాలంలో ఆదాయం రూ.448.92 కోట్లు, లాభం రూ.20.69 కోట్లుగా ఉన్నాయి. వార్షిక ప్రాతిపదికన చూస్తే.. ఆదాయంలో 43.6%, లాభంలో 117% వృద్ధి ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.2,312.17 కోట్లు, నికర లాభం రూ.179.52 కోట్లుగా ఉన్నాయి. రూ.4 ముఖ విలువ ఉన్న ఒక్కో షేరుపై సంస్థ రూ.0.60 డివిడెండ్ ప్రకటించింది. 2025-26లో 1,280 విద్యుత్ వాహనాలను డెలివరీ చేసినట్లు తెలిపింది. ప్రస్తుతం కంపెనీ చేతిలో 10,161 విద్యుత్ వాహనాలకు ఆర్డర్లు ఉన్నట్లు కంపెనీ ఎండీ మహేష్ బాబు తెలిపారు.

## టెస్లా 'మోడల్ వై ప్రీమియం'

- ధర రూ.50.89 లక్షలు



అమెరికా విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా, సరికొత్త 2026 మోడల్ వై ప్రీమియం రేర్ వీల్ డ్రైవ్ కారును మన దేశీయ విపణిలోకి విడుదల చేసింది. ఈ కారు ధర రూ.50.89 లక్షలు. మన దేశంలో ఇప్పటివరకు టెస్లా విక్రయిస్తున్న కార్లలో ఇదే తక్కువ ధర మోడల్. ఈ కారును ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే, గరిష్ఠంగా 500 కి.మీ (డబ్ల్యూఎల్‌టీపీ సర్టిఫైడ్) ప్రయాణించొచ్చు. కేవలం 5.9 సెకన్లలోనే గంటకు 0-100 కి.మీ వేగాన్ని ఈ కారు అందుకుంటుందని సంస్థ పేర్కొంది. గత నెలలో కంపెనీ తన రెండో మోడల్ (3 వరుసల్లో ఆరు సీట్ల) ఎస్‌యూవీ మోడల్ వైఎల్ (ధర రూ.61.99 లక్షలు) విడుదల చేసింది. గత ఏడాది మోడల్ వై (రూ.59.89 లక్షలు)తో మన విపణిలోకి సంస్థ ప్రవేశించిన సంగతి విదితమే.

## భారత్‌కు ఇంటెల్ చిప్ టెక్నాలజీ

- ఒడిశా ప్రభుత్వం, 3డీజీఎస్‌తో భారీ ఒప్పందం

భారత్‌లోకి సెమీకండక్టర్ సబ్‌స్ట్రేట్ తయారీ సాంకేతికత రానుంది. ఇందుకోసం చిప్ తయారీ దిగ్గజ సంస్థ ఇంటెల్, ఒడిశా ప్రభుత్వం, 3డీజీఎస్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వనీ వైష్ణవ్, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, ఇంటెల్ సీఈఓ లిప్- బు టాన్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. దాదాపు 3.3 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30,000 కోట్ల) అంచనా వ్యయంతో చేపట్టబోయే ఈ ప్రాజెక్ట్, దేశంలోనే అతిపెద్ద హై టెక్నాలజీ తయారీ పెట్టుబడుల్లో ఒకటిగా నిలవనుంది. కంప్యూటర్ చిప్ రంగంలో అగ్రగామి అయిన ఇంటెల్ కార్పొరేషన్, ప్రత్యక్ష భాగస్వామ్యంతో భారత్‌లో రాబోతున్న తొలి ప్రాజెక్ట్ ఇదే. ప్రతిపాదిత ప్రాజెక్ట్ రాబోయే 5-6 ఏళ్లలో పలు దశల్లో పూర్తికానుంది. ఈ ప్లాంట్ ద్వారా 1800 కంటే ఎక్కువ మందికి అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ఒడిశాలోని భువనేశ్వర్-ఖుర్దా ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

- సెమీకండక్టర్ సబ్‌స్ట్రేట్ తయారీలో ముడి - అత్యంత స్వచ్ఛమైన పదార్థాలను (సిలికాన్/సిలికాన్ కార్బైడ్ వంటివి) లోప రహితమైన వేఫర్లుగా మార్చుతారు. మైక్రోచిప్‌ల నిర్మాణానికి ఇవి దోహదపడతాయి.

## 30 రోజులకు సరిపడా ఎల్‌పీజీ నిల్వ సామర్థ్యాన్ని నిర్మించండి

ఇంధన రిటెయిలర్లను కోరిన కేంద్రం

దేశీయ అవసరాలు కనీసం 30 రోజులు తీర్చేలా ఎల్‌పీజీ (వంటగ్యాస్) నిల్వ సామర్థ్యాన్ని నిర్మించుకోవాలని ప్రభుత్వ రంగ ఇంధన రిటెయిలర్లను ప్రభుత్వం కోరింది. కంపెనీలు ఇపుడు అదే పనిలో ఉన్నాయ'ని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. ప్రస్తుత వాణిజ్య నిల్వల సామర్థ్యానికి అదనంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్)ను కేంద్రం కోరింది. మనదేశ ముడి చమురు దిగుమతుల్లో 40%, సహజ వాయువు దిగుమతుల్లో 65%, ఎల్‌పీజీలో 90% గల్ఫ్ ప్రాంతం నుంచే వస్తుండగా, హర్మూజ్ జలసంధి ఆటంకాల వల్ల ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో, ఈ ఆదేశాలను ప్రభుత్వం ఇచ్చింది.

## క్లెయిమ్ చేయని ఆస్తుల కోసం ప్రత్యేక పోర్టల్

**దిల్లీ:** తాతలు, తండ్రులు ఏ బ్యాంకులోనో, ఎపుడో డిపాజిట్లు చేసి ఉంటారు. కొన్ని కంపెనీల్లో షేర్లు కొని ఉంటారు. ఆ వివరాలు వారసులకు తెలియవు. కొన్ని సందర్భాల్లో నామినీలనూ పెట్టి ఉండరు. ఒక్కోసారి ఉద్యోగ బదిలీల కారణంగా, ఇలాంటి డిపాజిట్లలో కొన్నింటిని మరచిపోయి ఉంటారు. పత్రాల రూపంలో ఉన్న షేర్లు అయితే చెప్పనే అక్కర్లేదు. కారణం ఏదైనా, ఇలా ఎవరూ పట్టించుకోకుండా ఉండిపోయిన రూ.1.1 లక్షల కోట్ల భారీ ఆస్తులను, సంబంధితులకు చేర్చేందుకు ఒక పరిష్కారం దిశగా కేంద్రం అడుగులు వేసింది. పట్టించుకోకుండా ఉండిపోయిన బ్యాంకు డిపాజిట్లు, బీమా క్లెయిములు, షేర్లు, మ్యూచువల్ ఫండ్‌లను వెతకడానికి, కనిపెట్టడానికి వీలుగా కేంద్రం ఒక విశిష్ట ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంను పీఎస్‌బీ అలయన్స్ సహకారంతో తీసుకొచ్చింది. https://www.unclaimedassetsportal.in పేరిట ఈ వెబ్‌సైట్‌ను ఆర్థిక సేవల కార్యదర్శి ఎం. నాగరాజు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆర్థిక శాఖ చేపట్టిన 'మీ డబ్బు, మీ హక్కు' ప్రచారం కింద దీనిని అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా ప్రజలు తమ అన్‌క్లెయిమ్డ్ ఆస్తులను పునరుద్ధరించుకోవడానికి వీలవుతుంది.

# 10 నిమిషాల్లో 800 పాయింట్లు ఆవిరి

- మూడో రోజూ సూచీలకు నష్టాలే
- రూ.5.77 లక్షల కోట్ల సంపద ఆవిరి
- డాలర్ @ రూ.94.85

సెన్సెక్స్ ▼1092 74776 | నిఫ్టీ ▼359 23548

వరుసగా మూడో ట్రేడింగ్ రోజూ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకు తోడు, ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగానే ఉండొచ్చన్న అంచనాలు ఆందోళన కలిగించగా.. ఎంఎస్‌సీఐ సూచీల్లో భారత కంపెనీల షేర్ల చేర్పులు, తొలగింపుల వల్ల మధ్యాహ్నం 3 తర్వాత 10 నిమిషాల్లోనే సెన్సెక్స్ 800 పాయింట్లు నష్టపోయింది. ఆర్థిక, చమురు- గ్యాస్ రంగాల కంపెనీల షేర్లలో లాభాల స్వీకరణా కారణమైంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 73 పైసలు పెరిగి 94.85 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 1.75% నష్టంతో 92.07 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

- బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.5.77 లక్షల కోట్లు తగ్గి రూ.464.97 లక్షల కోట్ల (4.88 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.

### స్వల్ప లాభాలతో మొదలై..

ఉదయం బీఎస్‌ఈ సెన్సెక్స్ 75,988.51 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ఆరంభమైంది. మధ్యాహ్నం తర్వాత సూచీ నష్టాల్లోకి జారుకుంది. ఆఖరి అరగంటలో అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో 1,092.06 పాయింట్ల నష్టంతో 74,775.74 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 359.40 పాయింట్లు కోల్పోయి 23,547.75 పాయింట్ల వద్ద స్థిరపడింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 639.61 పాయింట్లు, నిఫ్టీ 171.55 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 4 మినహా మిగతావన్నీ నష్టాల్లో ముగిశాయి.

### రూ.8000 కోట్ల పెట్టుబడులు వెనక్కి

ఎంఎస్‌సీఐ తన గ్లోబల్ స్టాండర్డ్ సూచీల్లో 4 భారత కంపెనీల షేర్లను చేర్చి, మరో నాలుగు కంపెనీలను షేర్లను తొలగించడంతో, 10 నిమిషాల్లోనే బీఎస్‌ఈ సెన్సెక్స్ 850 పాయింట్లు నష్టపోయింది. ఎంఎస్‌సీఐ గ్లోబల్ స్టాండర్డ్ సూచీలో భారత కంపెనీల వాటా ప్రస్తుతం 12.3 శాతంగా ఉంది. ఎంఎస్‌సీఐ సూచీలో మార్పు చేర్పుల కారణంగా, భారత మార్కెట్ల నుంచి మొత్తంగా రూ.8,000 కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ జరిగినట్లు బ్రోకరేజీల వివరాల ఆధారంగా తెలుస్తోంది.

भारत डायनामिक्स लिमिटेड
BHARAT DYNAMICS LIMITED
**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారతప్రభుత్వరంగసంస్థ, రక్షణ మంత్రిత్వశాఖ)
CIN:- L24292TG1970GOI001353
కార్పొరేట్ ఆఫీసు: ప్లాట్ నం.38-39, TSFC బిల్డింగ్, ICICI టవర్స్ దగ్గర, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032.
రిజిస్టర్డ్ ఆఫీసు: కంచన్‌బాగ్, హైదరాబాద్-500058.
ఫోన్: 040-23456145: ఫ్యాక్స్: 040-23456110.
వెబ్‌సైట్: https://bdl-india.in; E-mail: investors@bdl-india.in

**31 మార్చి 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం చివరి ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలు.**

28 మే 2026 గురువారం జరిపిన తన సమావేశంలో, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ("ది కంపెనీ") బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, 31 మార్చి 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం చివరి ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ("ది రిజల్ట్స్")ను ఆమోదించింది.

ఆడిటర్ రిపోర్టుతో పాటుగా సంపూర్ణ ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ (www.bseindia.com and www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ https://bdl-india.in/en/financial-results?field_financial_results_year_value=2025_2026 లో గలవు మరియు దిగువ ఇవ్వబడిన క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా పొందవచ్చును.

తేది: 28 మే 2026,
స్థలం: హైదరాబాద్.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కొరకు
సం/–
డి వి శ్రీనివాస్ రావు
డైరెక్టర్ (టెక్నికల్) మరియు అడిషనల్ ఛార్జి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
(డిఐఎన్: 10652125)

**NCL INDUSTRIES LTD**
NCL GROUP
7వ అంతస్తు, ఎన్‌సిఎల్ పెర్ల్, రైల్ నిలయం దగ్గర, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500026.
CIN: L33130TG1979PLC002521 Web Site: www.nclind.com

**31 మార్చి 2026తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సర కాలానికి ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ.లక్షల్లో)

| వివరాలు | స్వతంత్రమైనవి: 31.03.2026తో ముగిసిన త్రైమాసికం (ఆడిటెడ్) | 31.12.2025తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కానివి) | 31.03.2025తో ముగిసిన త్రైమాసికం (ఆడిటెడ్) | 31.03.2026తో ముగిసిన సంవత్సరం (ఆడిటెడ్) | 31.03.2025తో ముగిసిన సంవత్సరం (ఆడిటెడ్) | ఏకీకృతం: 31.03.2026తో ముగిసిన త్రైమాసికం (ఆడిటెడ్) | 31.12.2025తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కానివి) | 31.03.2025తో ముగిసిన త్రైమాసికం (ఆడిటెడ్) | 31.03.2026తో ముగిసిన సంవత్సరం (ఆడిటెడ్) | 31.03.2025తో ముగిసిన సంవత్సరం (ఆడిటెడ్) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మొత్తము ఆదాయం | 41,154.36 | 35,023.42 | 38,369.60 | 145,365.45 | 138,237.60 | 41,154.42 | 35,023.41 | 38,427.41 | 145,365.51 | 138,325.12 |
| సదరు వ్యవధికి నికర లాభం (పన్ను మరియు అసాధారణ ఐటంలకు ముందు) | 4,313.89 | 2,475.28 | 1,302.94 | 14,704.16 | 6,660.79 | 4,300.58 | 2,470.51 | 1,358.56 | 14,703.67 | 6,648.35 |
| పన్నుకు ముందు (అసాధారణ ఐటంల తర్వాత) వ్యవధికి నికర లాభం | 4,313.89 | 2,475.28 | 1,302.94 | 13,726.95 | 5,654.46 | 4,300.58 | 2,470.51 | 1,358.56 | 13,726.46 | 5,642.02 |
| పన్ను తర్వాత (అసాధారణ ఐటంల తర్వాత) వ్యవధికి నికర లాభం | 4,208.60 | 1,325.98 | 643.82 | 9,529.30 | 2,538.26 | 4,197.81 | 1,324.41 | 693.36 | 9,539.15 | 2,519.72 |
| సదరు వ్యవధికి (పన్నులో నికరం) మొత్తం సమగ్ర ఆదాయం | 4,448.58 | 1,325.98 | 621.35 | 9,769.28 | 2,515.78 | 4,437.79 | 1,324.41 | 670.88 | 9,779.13 | 2,497.24 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/-) | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 |
| రిజర్వులు (గత సంవత్సరంలోని ఆస్తి అప్పులపట్టీలో చూపినవిధంగా రివాల్యుయేషన్ రిజర్వు మినహా) | - | - | - | 90,101.32 | 81,915.21 | - | - | - | 89,496.93 | 81,300.93 |
| కొనసాగిస్తున్న మరియు కొనసాగించబడని కార్యాకలాపాల నుంచి వాటా ఒక్కింటికి ఆర్జనలు (ఒక్కొక్కటి రూ.10/-) (వార్షీకరించబడలేదు) బేసిక్ మరియు డైల్యూటెడ్ | 9.83 | 2.93 | 1.37 | 21.60 | 5.56 | 9.81 | 2.93 | 1.48 | 21.62 | 5.52 |

1. సెబిచే జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు ఇండియాలో సాధారణంగా అంగీకరించబడిన ఇతర గణక సూత్రాలు మరియు వీటి క్రింద జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువుకోవల్సిన కంపెనీల చట్టం 2013 ("చట్టం")లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించబడిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ("ఇండ్ ఎఎస్")కు అనుగుణంగా 31 మార్చి 2026తో ముగిసిన త్రైమాసిక/ సంవత్సర కాలానికి పైఫలితాలు తయారుచేయబడినవి.
2. పై ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించినది మరియు ఆపై బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 29 మే 2026న జరిగిన తమ సమావేశంలో పైఫలితాలను ఆమోదించారు.
3. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛ్సేంజిలవద్ద దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల వివరమైన ఫార్మేట్ పైఫలితాల సారాంశం. ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ బాంబే స్టాక్ ఎక్ఛ్సేంజి లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛ్సేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.nclind.com) పై లభిస్తుంది.
4. మే 29, 2026న జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం కార్యానిర్వహణ మరియు వాణిజ్య సవాళ్ల దృష్ట్యా, తన డోర్స్ డివిజన్ కార్యకలాపాలను కొనసాగించరాదని నిర్ణయించింది. సదరు నిర్ణయం, కంపెనీ యొక్క మొత్తం పని తీరును మెరుగుపరుస్తుందని ఆశించబడింది. అందువలన, సదరు డివిజను ఆస్తులకు సంబంధించి రూ.2,575.37 లక్షల క్షీణతను కంపెనీ గుర్తించింది.
5. గతంలో చెల్లించిన మధ్యంతర డివిడెండ్ (ప్రతి ఈక్విటీ వాటాకు రూ.1.50పైసా చొప్పున)కు అదనంగా, చివరి డివిడెండ్ 20% (ప్రతి ఈక్విటీ వాటాకు రూ.2.00 పైసలు)ను చెల్లించాలని బోర్డు సిఫార్సు చేసింది. దీనితో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం డివిడెండ్ 35% అయినది. సాధారణ వార్షిక సమావేశంలో వాటాదారుల అంగీకారం పొందిన తరువాత డివిడెండ్ చెల్లింపబడుతుంది.

స్థలం: సికింద్రాబాద్
తేది: 29 మే 2026

బోర్డు ఉత్తర్వు మేరకు
ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున
కె.రవి
వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

NAGARJUNA CEMENT | NAGARJUNA RMC | BISON PANEL | BISON Lam

# India, Canada Launch Trade & Investment Forum

Both nations push to conclude CEPA talks by year-end; Piyush Goyal in US ahead of trade team's India visit next week

**Our Bureau**



**Piyush Goyal interacts with business leaders during a roundtable hosted by the Consulate General of India and USISPF in New York City on Friday**

**New Delhi:** India and Canada have launched a trade and investment forum to bring together businesses from both countries to promote commercial engagement, the government said on Friday after commerce and industry minister Piyush Goyal concluded a three-day visit to the country.

The two sides also agreed to enhance connectivity, including people to people ties, business mobility and direct commercial linkages, as essential enablers of expanded trade and investment.

Goyal held a series of meetings with business leaders, besides a bilateral meeting with Canada's international trade minister Maninder Sidhu, during the May 25-28 visit.

"The Ministers launched the Canada-India Trade and Investment Forum as a key platform that brings together Canadian and Indian business leaders and fosters new commercial partnerships and increased business engagement," commerce and industry ministry said in a statement.

India and Canada reiterated their commitment to advancing an ambitious and mutually beneficial comprehensive economic partnership agreement and affirmed their shared objective of concluding negotiations by the end of this year.

Sidhu confirmed that Canada will send a Team Canada Trade Mission to India later this year, according to the statement.

"Canada and India agreed to continue encouraging long term, high quality investment in priority sectors and to support deeper collaboration between businesses, innovators, and institutional partners in both countries," it said.

**US TRADE**

Goyal engaged with more than 50 prominent business and industry leaders at a closed-door roundtable discussion in New York City. In a post on X, he said the discussions focused on expanding partnerships across trade, investment, innovation and supply chains to drive shared prosperity between the two nations.

"Goyal held a series of high-level business and investment engagements in New York on 28 May 2026 during his transit through the city," the ministry said in a statement.

His visit to the US comes ahead of an American team's visit to India from June 1-4 to finalise details of the interim trade pact and take forward negotiations under the broader bilateral trade agreement on various areas such as market access, non tariff measures and customs facilitation.

"Discussed ways to further deepen India-US trade, investment, innovation, and supply-chain partnerships for shared prosperity," Goyal said in a post on X.

The minister also held bilateral talks with leading industry heads. During his meeting with Morgan Stanley chairman and CEO Ted Pick, the discussions focused on strengthening long-term investments and institutional partnerships in India, while exploring how the investment bank and financial services firm can leverage the immense opportunities emerging across sectors in India.

With Warburg Pincus chairman Chip Kaye, Goyal exchanged views on the evolving global investment landscape and India's emergence as a key driver of growth and innovation, while with Amneal Pharmaceuticals co-founder and co-CEO Chintu Patel, he discussed investment opportunities in India's pharmaceutical sector and avenues for deeper collaboration to boost innovation in India.


Goyal discussed "deepening collaboration in digital commerce, digital security, and next generation payment solutions" with Mastercard CEO Michael Miebach, the statement said.

NITI AAYOG REPORT

# India Should Target $120-150 B Semicon Value Chain by 2035

Backs alliances with US, EU, Japan, South Korea to shield chip supply chains from geopolitical shocks

**Our Bureau**




**New Delhi:** India should target building a $120-150 billion semiconductor value chain by 2035 with the government committing at least one-third of the required investment to de-risk projects and anchor long-term investor confidence, the Niti Aayog said in a report released on Friday.

The report, 'Future of India's Semiconductor Industry', outlines a 10-year roadmap aimed at transforming India into a globally indispensable player in the chip ecosystem. It lays out a phased strategy to move India from being a downstream consumer of semiconductors to becoming a critical node in the global value chain.

The roadmap comes shortly after the union budget 2026 announced the India Semiconductor Mission 2.0, aimed at making a strategic shift from ecosystem creation to scaling up and deepening capabilities. "Growing dependence on imported black-box technologies poses a major strategic risk to the vision of Viksit Bharat," Niti Aayog vice chairman Ashok Kumar Lahiri said, adding that technological sovereignty must begin at the infrastructure layer.

**KEY RECOMMENDATIONS**

The Aayog has proposed establishing an autonomous national semiconductor nodal agency with technical and financial authority, implementing a single-window clearance and fast-track approval mechanism for semiconductor investments and publishing and maintaining a multi-year semiconductor policy stability framework, with defined review cycles.

"This will help in faster decision-making and reduced execution risk along with stronger investor confidence and accountability," it said.

According to the report, building a globally competitive semiconductor ecosystem in India will require nearly $135–180 billion in cumulative semiconductor investments over the next decade, directed toward growth capital across design, fabrication, advanced packaging, materials and supporting infrastructure.

"The Government of India should commit at least one-third of the required investment," it said.

SMALLER COS COULD STAND TO LOSE

# *Established Brands Could Benefit from Delhi HC Verdict on Google Ads*

Co permanently restrained from using 'Hindware' or variations as keywords in its ads programme

**Dia Rekhi**




**Chennai:** Indian brands could benefit greatly from the Delhi High Court's verdict where it ruled against Google's practice of auctioning trademarked brand names as advertising keywords in Google Ads. It said the practice constitutes a clear trademark infringement and permanently restrained the tech giant from using "Hindware" or its variations as keywords in its Google Ads programme.

"It's a great and welcome verdict because many companies have been fighting against Google to protect their brands," Murugavel Janakiraman, founder and CEO of Matrimony.com told **ET**. "Brands spend crores to build the brand and this verdict ensures that Google doesn't get to monetise on a brand's name. So far, Google has been enjoying the monetary benefit of allowing the people to bid on other brand's trademarks which can cost brands their business. I hope the verdict is not overturned at the Supreme Court."

A New Delhi-based public policy expert called the verdict 'incredibly seminal' and echoed Janakiraman's sentiment. "Young Indian brands spend crores of rupees on Google ads for higher discoverability," he said. "The court's ruling that Google actively facilitates and monetises keyword bidding and therefore cannot automatically claim neutrality is a big win for direct to consumer and other brands in India."

Queries sent to Google remained unanswered as of press time Friday. Hindware claimed that when users searched for their brand name on Google, it threw up rival brands. The company alleged that its competitors Grohe and Cera, assisted by Omkara Infoweb, had purchased Hindware and combinations such as 'Hindware sanitary' as keywords on the Google's AdWords platform so that sponsored links to their websites appeared as the first result when users searched for Hindware products.

Competitor keyword bidding is widely used across industries such as ecommerce, fintech, travel, food delivery and direct-to-consumer brands. Companies often bid on rival brand names to improve visibility and attract customers searching online. In its verdict, the court rejected Google's defence that it was only acting as an intermediary. Instead, the judgment said Google played an active commercial role by selling keywords, conducting ad auctions and earning revenue from those searches.

# Relief for RIL, 12 others in ₹447-crore Reliance Petro Share Trading Case



**Indu Bhan**

**New Delhi:** The Supreme Court on Friday exonerated Reliance Industries (RIL) and 12 others found guilty of insider trading in selling the shares of Reliance Petroleum by the Securities and Exchange Board of India (SEBI) in 2017.

The apex court partially set aside the Securities Appellate Tribunal's (SAT) 2020 order that had upheld the market regulator's decision asking the Mukesh Ambani company to disgorge ₹447.27 crore in the case relating to the trading of Reliance Petroleum shares in 2007.

A bench of Justices J.B. Pardiwala and R. Mahadevan said it had no other option but to set aside the November 5, 2020 order passed by the SAT concerning the finding of fraud under the PFUTP Regulations. The tribunal had committed an "egregious error" in passing the judgement insofar as the question of fraud under Regulations 3 and 4 of the Securities and Exchange Board of India (Prohibition of Fraudulent and Unfair Trade Practices relating to Securities Market), 2003 (PFUTP) is concerned.

# Seed Stocks and Fertiliser Availability Adequate for Kharif, says Chouhan

**New Delhi:** The Centre has created a national seed reserve and ensured adequate fertiliser availability to mitigate the impact of a possible El Niño-induced weak monsoon, Agriculture Minister Shivraj Singh Chouhan said on Thursday, after the India Meteorological Department lowered its monsoon forecast to 90% of the long-period average from 92%. "Against the requirements of 173 lakh quintal we have a reserve of 192 lakh quintals for the upcoming Kharif season," Chouhan said. **—Our Bureau**

asianpaints

**Asian Paints Limited**
Registered Office : 6A & 6B, Shantinagar, Santacruz (East), Mumbai - 400 055
Tel. No.: (022) 6218 1000 | Fax No.: (022) 6218 1111 | Website : www.asianpaints.com
Email : investor.relations@asianpaints.com | CIN : L24220MH1945PLC004598

**EXTRACT OF AUDITED STANDALONE AND AUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31st MARCH, 2026**

| Sr. No. | Particulars | STANDALONE (₹ in Crores) Quarter Ended 31.03.2026 Audited# | Quarter Ended 31.03.2025 Audited# | Year Ended 31.03.2026 Audited | Year Ended 31.03.2025 Audited |
|---|---|---|---|---|---|
| 1 | Total Income from Operations | 7,920.24 | 7,192.41 | 30,769.48 | 29,552.65 |
| 2 | Net Profit for the period (before Exceptional items & tax) | 1,558.75 | 1,159.64 | 5,900.13 | 5,281.23 |
| 3 | Net Profit for the period before tax | 1,558.75 | 979.83 | 5,733.60 | 4,901.60 |
| 4 | Net Profit for the period after tax | 1,160.74 | 694.79 | 4,244.17 | 3,588.07 |
| 5 | Total Comprehensive Income for the period | 1,119.87 | 697.78 | 4,198.25 | 3,821.57 |
| 6 | Paid-up Equity Share Capital (Face value of ₹1 per share) | 95.92 | 95.92 | 95.92 | 95.92 |
| 7 | Other Equity as at Balance Sheet date | | | 20,685.64 | 18,891.83 |
| 8 | Earnings Per Share (of ₹ 1/- each) | | | | |
| | Basic (in ₹) (*not annualised) | 12.11* | 7.25* | 44.27 | 37.43 |
| | Diluted (in ₹) (*not annualised) | 12.11* | 7.25* | 44.27 | 37.42 |

# Refer note 4

| Sr. No. | Particulars | CONSOLIDATED (₹ in Crores) Quarter Ended 31.03.2026 Audited& | Quarter Ended 31.03.2025 Audited& | Year Ended 31.03.2026 Audited | Year Ended 31.03.2025 Audited |
|---|---|---|---|---|---|
| 1 | Total Income from Operations | 9,246.70 | 8,358.91 | 35,583.54 | 33,905.62 |
| 2 | Net Profit for the period (before Exceptional items & tax)^ | 1,614.12 | 1,205.21 | 6,161.05 | 5,466.17 |
| 3 | Net Profit for the period before tax^ | 1,614.12 | 1,022.25 | 6,003.44 | 5,103.07 |
| 4 | Net Profit for the period after tax | 1,185.49 | 700.83 | 4,394.69 | 3,709.71 |
| 5 | Total Comprehensive Income for the period | 1,165.94 | 671.69 | 4,367.33 | 3,824.27 |
| 6 | Paid-up Equity Share Capital (Face value of ₹1 per share) | 95.92 | 95.92 | 95.92 | 95.92 |
| 7 | Other Equity as at Balance Sheet date | | | 21,275.67 | 19,303.89 |
| 8 | Earnings Per Share (of ₹ 1/- each) | | | | |
| | Basic (in ₹) (*not annualised) | 12.23* | 7.22* | 45.12 | 38.25 |
| | Diluted (in ₹) (*not annualised) | 12.22* | 7.22* | 45.11 | 38.25 |

& Refer note 5
^ Includes share of profit in associates.

**Notes:**

1. The above is an extract of the detailed format of Statement of Standalone and Consolidated Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The detailed financial results and this extract were reviewed and recommended by the Audit Committee and subsequently approved by the Board of Directors on 28th May, 2026 in their respective meetings. The full format of the Statement of Standalone and Consolidated Financial Results are available on the Company's website (https://www.asianpaints.com/more/investors/investors-landing-page.html?q=financial-results) and on the website of the National Stock Exchange of India Limited (www.nseindia.com) and BSE Limited (www.bseindia.com). The same can be accessed by scanning the QR code provided below.
2. The Hon'ble National Company Law Tribunal, Mumbai ("NCLT"), vide its Order dated 10th March 2026, approved the Scheme of Amalgamation ("the Scheme") of Asian Paints (Polymers) Private Limited, a wholly owned subsidiary of Asian Paints Limited ("the Company") with the Company. The Scheme became effective on 31st March 2026. The appointed date under the Scheme is 1st April 2025.
   Accordingly, the comparative periods presented for Standalone Financial Results are restated and the impact of the amalgamation is not material. There is no impact on the Consolidated Financial Results.
3. The Standalone and Consolidated Financial Results, for the quarter and year ended 31st March, 2026 and 31st March, 2025 have been audited by the auditors. The auditors have expressed an unmodified opinion on the audited financial results.
4. The figures of Standalone Financial Results for the quarter ended 31st March, 2026 and 31st March, 2025 are the balancing figures between the audited figures in respect of the full financial year and the published audited year to date figures upto the third quarter of the relevant financial year.
5. The figures of Consolidated Financial Results for the quarter ended 31st March, 2026 and 31st March, 2025 are the balancing figures between the audited figures in respect of the full financial year and the published year to date figures (unaudited) upto the third quarter of the relevant financial year, which have been subjected to limited review by the auditors.

Place : Mumbai
Date : 29th May, 2026

FOR AND ON BEHALF OF THE BOARD
Sd/-
AMIT SYNGLE
MANAGING DIRECTOR & CEO
DIN: 07232566

NCL GROUP

**NCL INDUSTRIES LTD**
7th Floor, NCL Pearl, Near Rail Nilayam, SD Road, Secunderabad - 500026
CIN: L33130TG1979PLC002521 Web Site: www.nclind.com

**EXTRACT OF AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31ST MARCH 2026**

(Rs. in Lakhs)

| Particulars | STANDALONE Quarter ended 31.03.2026 Audited | Quarter ended 31.12.2025 Unaudited | Quarter ended 31.03.2025 Audited | Year ended 31.03.2026 Audited | Year ended 31.03.2025 Audited | CONSOLIDATED Quarter ended 31.03.2026 Audited | Quarter ended 31.12.2025 Unaudited | Quarter ended 31.03.2025 Audited | Year ended 31.03.2026 Audited | Year ended 31.03.2025 Audited |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Total Income | 41,154.36 | 35,023.42 | 38,369.60 | 145,365.45 | 138,237.60 | 41,154.42 | 35,023.41 | 38,427.41 | 145,365.51 | 138,325.12 |
| Net Profit for the period (before tax and Exceptional items) | 4,313.89 | 2,475.28 | 1,302.94 | 14,704.16 | 6,660.79 | 4,300.58 | 2,470.51 | 1,358.56 | 14,703.67 | 6,648.35 |
| Net Profit for the period before tax (after Exceptional items) | 4,313.89 | 2,475.28 | 1,302.94 | 13,726.96 | 5,654.46 | 4,300.58 | 2,470.51 | 1,358.56 | 13,725.46 | 5,642.02 |
| Net Profit for the period after tax (after Exceptional items) | 4,208.60 | 1,325.98 | 643.82 | 9,629.30 | 2,538.26 | 4,197.81 | 1,324.41 | 693.36 | 9,539.15 | 2,519.72 |
| Total Comprehensive Income (Net of tax) for the period | 4,448.58 | 1,325.98 | 621.36 | 9,769.28 | 2,515.78 | 4,437.79 | 1,324.41 | 670.88 | 9,779.13 | 2,497.24 |
| Paid up Equity Share Capital (Face Value of Rs. 10/- Each) | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 | 4,523.28 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of Previous year) | - | - | - | 90,101.32 | 81,915.21 | - | - | - | 89,495.93 | 81,300.93 |
| Earnings per equity share from continuing and discontinued Operations (face value Rs. 10/- each) (Not Annualised) Basic & Diluted | 9.83 | 2.93 | 1.37 | 21.60 | 5.56 | 9.81 | 2.93 | 1.48 | 21.62 | 5.52 |

(1) The above results for the quarter/year ended 31st March 2026 have been prepared in accordance with Indian Accounting Standards ("Ind AS") prescribed under section 133 of the Companies Act 2013 ("the Act") read with the relevant rules issued thereunder and other accounting principles generally accepted in India and the guidelines issued by SEBI .

(2) The Audit Committee has reviewed the above results and later the Board of Directors approved in their meeting held on 29th May,2026.

(3) The above is an extract of the detailed format of the Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations 2015. The full format of the Audited Financial Results are available on the web sites of Bombay Stock Exchange Ltd (www.bseindia.com) and The National Stock Exchange of India Ltd (www.nseindia.com), and the Company's web site (www.nclind.com).

(4) The Board of Directors at its meeting held on May 29, 2026 approved to discontinue the operations of its Doors division in view of operational and commercial challenges. The said decision is expected to improve overall performance of the Company. Accordingly, the Company has recognized impairment of Rs. 2,575.37 Lakhs relating to assets of the said division.

(5) The Board recommended a final dividend of 20 % (Rs 2.00 ps per Equity Share) in addition to the Interim Dividend of 15% (Rs 1.50 paise per equity Share) already paid. With this, the total dividend for the financial year 2025-26 will be 35%. Dividend will be paid after approval of shareholders at the Annual General Meeting.

Place: Secunderabad
Date: 29th May, 2026

By Order of the Board
For **NCL Industries Limited**
K RAVI
Vice Chairman and Managing Director

NAGARJUNA | NAGARJUNA RMC | BISON PANEL | BISON